క్లుప్తంగా

అందరం సైనికుల్లా పనిచేద్దాం



పోలేపల్లిలో మేము సిద్ధం .. మా బూత్ సిద్ధం కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేద్దామని నాయకులు కోరారు. ఆదివారం మేము సిద్ధం – మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా గుండిగానీపల్లి, పోలేపల్లి, భైరవానిపల్లి, కపటలింగనపల్లి, పొబ్బర్లపల్లి, పడమటి కోడిపల్లి, ఎరడికెర, బ్రహ్మసముద్రం నాగిరెడ్డిపల్లి, భైరసముద్రం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభావతి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, నాయకురాలు చందన శివాజీ, సీనియర్ నాయకులు గంగాధర, మాజీ ఎంపీపీ మహదేవప్ప, సర్పంచులు సుజాతమ్మ, శెట్టిగారి మంజునాథ, ఎంపీటీసీలు నగేష్, బుసప్ప, నరసింహ, మాజీ ఎంపీటీసీలు పోలేపల్లి లోకేష్ , తిరుపాల్‌రెడ్డి, నాయకులు నాగేంద్రప్ప, కేటీఆర్ మంజు, మహేష్‌స్వామి వేపులపర్తి మంజునాథ, మోహన్ , ఎరడికెర ఎర్రిస్వామి, జయన్న, ఏసేఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



ముస్లింలకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముస్లింలకు ఆదివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణంలోని షాదీ మహల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు నియోజకర్గంలోని ఐదు మండలాల నుంచి వేలాది సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు.

31లోపు రుణాలు రెన్యూవల్ చేసుకోండి

వజ్రకరూరు: వజ్రకరూరు సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పరిధిలో రైతులు ఈనెల 31లోపు రుణాలు రెన్యూవల్ చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, సీఈఓ సురేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం వజ్రకరూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. పీఏసీఎస్ పరిధిలో క్రాప్ రుణాలు, స్వల్పకాలిక రుణాలు, ఎల్‌టీ, సీసీఎల్ రుణాలు పొందిన రైతులు రెన్యూవల్ చేసుకోవాలని కోరారు.

అనాథలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: పట్టణంలోని విఠల్ రుక్మిణి వృద్ధాశ్రమంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలకబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. నాయకులు మోహన్ పాల్గొన్నారు.


జగనన్నను ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న చందనా శివాజీ

బ్రహ్మసముద్రం : మంచి చేసిన జగనన్నను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందన శివాజీ కోరారు. ఆదివారం పాలవెంకటాపురం మామడూరు గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ఇంటింటా ప్రచారం చేశారు. సర్పంచ్ రత్నమ్మ, ఎంపీటీసీ వరలక్ష్మీ, నాయకులు ఏసేప్, జానీ, శివన్న , ధనుంజయ , రవికుమార్ , లింగమయ్య, సంతోష్, ఆనంద్ , బాబురావ్, దురగప్ప, చిన్న , శాంతకుమార్ , ఆదిమూర్తి, నాగరాజు, రాజన్న, వాసు, నింగప్ప పాల్గొన్నారు.

కొట్టం దగ్ధం



ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు

విడపనకల్లు: మండలంలోని గాజుల మల్లాపురంలో ఆదివారం హరిజన లింగన్నకు చెందిన కొట్టం విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో కాలిపోయింది. దీంతో రూ.లక్ష నగదు, బంగారు, వెండి ఆభరణాలు, దుస్తులు, ధాన్యం, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు కాలిపోయాయి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పాల్తూరు సర్పంచు బీవిలారాణి, రాజశేఖర్, శంకరగౌడు, అధికారులను కోరారు.

ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



వి.కొత్తకోటలో విశ్వేశ్వరరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు,నాయకులు



ఓటు అభ్యర్థిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి



బడేషావలి దర్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వ

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఆదివారం మండలంంంలోని వి.కొత్తకోటలో ఇంటింటికీ విశ్వన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చామని, మంచి జరిగి ఉంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గ్రామంలో వీధి వీధినా తిరుగుతూ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డికి, శంకరనారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

మాయదారి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పండి..

ఐదేళ్లలో నియోజకవర్గంలో వంద కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ రైతులకు అందించామని విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వి.కొత్తకోటలో పార్టీలు, కులాలకతీతంగా ప్రతి ఇంటికీ నవరత్నాల పథకాలు అందించామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు ఆర్థికంగా, రాజకీయంగా సముచిత స్థానం కల్పించారన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేసిన జగన్‌ను ఎలాగైనా అధికారంలోకి రాకుండా చేయాలని ప్రతిపక్ష పార్టీలకన్నీ జత కట్టాయన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేయాలని మీ ముందుకు వచ్చే పార్టీలకు తగిన గుణ పాఠం చెప్పాలంటే .. ఓటు ద్వారా సాధ్యమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతర బడేషావలి దర్గాలో మైనార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థలు చేశారు. అంతకు ముందు వి.కొత్తకోట వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతు యాదవ్, సింగాల ముద్దప్ప, సంజప్ప, ఎంపీటీసీ తిమ్మారాజు, ఆనందు, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, బీసీ సెల్ మండల నాయకులు కురుబ గిరిబాబు, భీంరెడ్డి, రాఘవేంద్ర, వీరప్ప, డీలర్ తిప్పయ్య, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, ఖాదర్ బాషా, వలి, సలీ, ఖలీల్,వేణు, తదితరులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు హంపయ్య, సురేష్‌యాదవ్, గాజుల చిన్న వెంకటేశులు, వరదారెడ్డి, మనోబ విశ్వాస్‌రెడ్డి, కుళ్లాయిస్వామి, మహేశ్, ఉమాశంకర్, రామాంజనరెడ్డి పాల్గొన్నారు.

2వేల మందికి అన్నదానం



మద్దానేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో సతీమణి యశోదమ్మతో కలిసి అన్నదానం చేస్తున్న మెట్టు

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం మద్దానేశ్వర స్వామి 80వ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అన్నదానం చేశారు. ఆదివారం సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి ఆర్థిక సహకారంతో 2 వేల మందికి అన్నదానం చేశారు. మెట్టు గోవిందరెడ్డి తన సతీమణి యశోదమ్మ, కుమారుడు ఎం.కుశాల్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, తిప్పే రుద్రప్ప, జీఎం మంజునాథ, జయణ్ణ, విశ్వనాథప్ప, మహానంది, కూల్ డ్రింక్ అప్పాజి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందప్ప, ఉలుగప్ప, కిష్టప్ప, బొమ్మక్కపల్లి సోమశేఖర్ రెడ్డి, కొంతానపల్లి తిప్పారెడ్డి, మల్లాపురం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం



ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు తిలకం దిద్దుతున్న మహిళ

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆదివారం ఎర్రనేల వీధి, సరోజా కాంపౌండ్ వీధులలో రంగయ్య ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీల మధ్య తేడాలను వివరించారు. ఒక్కో ఇంటికి వలంటీర్ ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో సంక్షేమ పథకాలన్నీ అమలు కావాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందన్నారు. గతంలో ప్రజలను పట్టించుకోని చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, బీజేపీ అందరూ ఏకమై ఓట్లకోసం వస్తున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో మీకుటుంబాలకు మేలు జరిగి ఉంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మెన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మెన్ జయం ఫణి, కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, పరమేశ్వరప్ప, కోఆప్షన్ సభ్యులు సురేష్, అప్జల్, సీనియర్ నాయకులు తిరుమల వెంకటేశులు, సుధీర్, నరేంద్రరెడ్డి, బిక్కిహరి, రామచంద్ర, పరంధామరెడ్డి, మల్లికార్జున, ఉమేష్, పాండు, హేమ, రూప పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: మండలంలోని దేవగిరి, బండూరు, ఏలంజి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు టీడీపీని వీడి ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి సమన్వయకర్తమెట్టు గోవిందరెడ్డి కండువా వేసి, ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దేవగిరికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మ నాగరాజు, రామాంజనేయులు, జడెప్ప, రమేష్, కల్లూరి నాయుడు, రామాంజి, హనుమంతు, ఓబులేసు, చాకలి శివశంకర్, చాకలి గోవిందు, లోకేష్, ఆంజినేయ, తిప్పేస్వామి, దిన్నేమీద అంజినేయ, చిన్న హనుమంతు, రామాంజినేయులు, వన్నూరుస్వామి, చిన్న ముత్యాలయ్య, తలారి వన్నూరుస్వామి, హవళిగి అంజినేయ, ఏలంజి గ్రామానికి చెందిన పాండురంగ, గోవిందు, గిర్రప్ప, అనీల్, బాస్కర్, మోకా తిప్పేస్వామిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, ఈశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పయ్యవుల సత్యన్న, కందేపల్లి రమేష్ పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల నియమావళి అమలు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి



కరుణకుమారి, ఆర్‌ఓ, రాయదుర్గం

రాయదుర్గం: ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కరుణ కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియామవళిపై సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలు, కంట్రోల్ రూంను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రత్యేక బృందాలతో పాటు సెక్టోరియల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంట్ టీమ్, వీడియో సర్వేలెన్స్ బృందాలతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్ట తనిఖీలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలు, కటౌట్లు, పార్టీ జెండాలు, గోడ మీద రాతలు లాంటివి కనిపిస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. 2,60,859 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నమోదు ప్రక్రియ ఏప్రిల్ 1 వరకు ఉంటుందన్నారు. సోమవారం నుంచి ఎన్నికల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.

చెక్‌పోస్టుల్లో తనిఖీలు చేయండి



శెట్టూరు చెక్‌పోస్ట్‌లో తనిఖీ చేస్తున్న ఆర్డీఓ రాణీసుస్మిత

శెట్టూరు: మండలంలోని బార్డర్ చెక్‌పోస్ట్‌ల్లో ముమ్మర తనిఖీలు చేయాలని ఆర్డీఓ రాణీసుస్మిత అన్నారు. ఆదివారం మండంలోని శెట్టూరు, అయ్యగార్లపల్లి బార్డర్ చెక్ పోస్ట్‌లను రెవెన్యూ డివిజన్ అధికారి పరిశీలించారు. ముందుగా చెక్‌పోస్ట్‌లో ఎలాంటి రికార్డులు నిర్వహిస్తున్నారని రికార్డులు పరిశీలించారు. అనంతరం వారితో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలన్నారు. నగదు, మద్యం, ఇతర ఎన్నికల్లో ప్రభావిత చేసే సామగ్రి తరలించకుండా కట్టుదిట్టమైన తనిఖీ ఉండాలన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నియోజకవర్గంలోని 76 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 4,539 మంది రెగ్యులర్ పదో తరగతి విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో 6 కేంద్రాలు (1,523 మంది విద్యార్థులు), గుమ్మఘట్టలో 3 కేంద్రాలు (541 మంది విద్యార్థులు), డి.హీరేహాళ్‌లో 3 కేంద్రాలు (7,66 మంది విద్యార్థులు), బొమ్మనహాళ్‌లో 4 కేంద్రాలు (732 మంది విద్యార్థులు), కణేకల్లులో 4 కేంద్రాలు (977 మంది విద్యార్థులు) చొప్పున ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విద్యాధికారులు నాగమణి, లక్ష్మన్న తెలిపారు.

పది పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటు

బొమ్మనహాళ్: మండలంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 18 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1,041 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాస్తున్నారు. నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎంఈఓ తిమ్మప్ప తెలిపారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలో సోమవారం నుంచి జరిగే పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ మల్లారెడ్డి ఆదివారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 76 మంది రెగ్యులర్ విద్యార్థులు, 183 మంది కంపార్ట్‌మెంట్ విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 192 మంది, స్థానిక శ్రీనివాస విద్యానికేతన్‌లో 200 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

వైభవంగా వీరాంజనేయస్వామి రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కుందుర్పి: మండలంలోని వడ్డే పాలెం గ్రామంలో గుడబండ వీరాంజనేయస్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరాంజనేయస్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. రథాన్ని గ్రామం పుర వీధుల గుండా ఊరేగించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు జరుట్ల ఆలయ హుండీ కానుకల లెక్కింపు

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురంలోని జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18న హుండీ కానుకల లెక్కింపు ఉంటుందని ఈఓ అంగదాల కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

బొమ్మనహాళ్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలో సోమవారం నుంచి ఒంటి పూట బడులు ఉంటాయని ఎంఈఓ మల్లికార్జున ఆదివారం తెలిపారు. ఉదయం 7:45 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాలలు కొనసాగుతాయన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

రాయదుర్గం రూరల్: పట్టణంలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన నాగేంద్ర నాయక్‌ను అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టణంలోని గౌడ లేఅవుట్ లో పట్టుకున్నట్లు తెలిపారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయభాస్కర్

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా డి.విజయభాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. కర్నూల్ జిల్లా కోడుమూరు నుంచి పదోన్నతిపై రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా శనివారం ఇక్కడి బాధ్యతలు చేపట్టారు.

నీలగిరి స్వామి ఆలయంలో పూజలు

వజ్రకరూరు: స్థానిక కురుబవీధిలో వెలసిన నీలగిరిస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన



మాట్లాడుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే.. అభివృద్ధి, సంక్షేమానికి చోటు కల్పించినవారవుతారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఓటర్లను కోరారు. పట్టణంలోని 9, 24 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, కౌన్సిలర్ షబ్బీర్, పట్టణ కన్వీనర్లు అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వైఎస్సార్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబును నమ్మి 2014 ఎన్నికల్లో అధికారం ఇస్తే ఎలా మోసం చేశాడో ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించారు. మరోవైపు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గడిచిన ఐదేళ్లలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ పేదల తలరాత మార్చిన జగనన్న పాలన తీరును గమనించాలన్నారు. మళ్లీ జగనన్న సీఎం అయితేనే సంక్షేమం కొనసాగుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాష, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, దేవరాజు, ప్రతాప్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గోల్డ్ ఇస్మాయిల్, గంగాధర్‌యాదవ్, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, గోరంట్ల సత్యనారాయణ, కృష్ణమూర్తి, వంశీ, రఫీక్, పైతోట రఘు, సత్తి, తిమ్మరాజు, కొలిమి ఆనంద్, ఖాలిక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ జెండాను మరోసారి ఎగరేద్దామని నియోజకవర్గ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో రాధిక కాంప్లెక్స్‌లో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజ్ కుమార్, పయ్యావుల సత్యన్న, వెంకటాక్షిపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు పరమేశ్వర, కోటేశ్వరరెడ్డి, కృష్ణ, అంజనేయులు, ముక్కన్న, వన్నూరుస్వామి, యువరాజ్‌స్వామి, వెంకటేశులు, కొత్తూరు తిమ్మప్ప, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, డాక్టర్ బసప్ప, సూర్యప్రతాప్‌రెడ్డి, దాస్‌రెడ్డి, బసవరాజు, దర్గన్న, లింగన్న, గాదిలింగ, బసవరాజు, వంశీ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మెట్టు గోవిందరెడ్డి



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని గొందిబావి టిప్పు మసీదు వద్ద 24వ వార్డు కౌన్సిలర్ ఎస్.షబ్బీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పాల్గొని, ముస్లింలకు భోజనం వడ్డించారు. ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో దీక్షాపరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ల సంక్షేమానికి కృషి



సమావేశానికి హాజరైన రెడ్డి కులస్తులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో రెడ్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య చెప్పారు. ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులతో ఎంపీ తలారి రంగయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నాగిరెడ్డి, సోమనాథ్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి,కంబాల తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పరంధామ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, మంజునాథ్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రామిరెడ్డి, ఉమేష్‌రెడ్డి, రాజారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివలింగారెడ్డి, నరేంద్రరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని బళ్లారి - కళ్యాణదుర్గం రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.వివరాలు.. కణేకల్లు మండలం అంబాపురం గ్రామానికి చెందిన గురు, మరో వ్యక్తి బళ్లారి వైపు నుంచి సొంతూరుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. బొమ్మనహాళ్ సమీపంలో బళ్లారి రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడింది. దీంతో ఇద్దరూ గాయపడ్డారు. వీరిని బళ్లారిలోని విమ్స్ ఆస్పత్రికి తరలించారు.